290) ఆనందభైరవి

******************************************************************************************

శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు (ద్వితీయ భాగము - 1000 కీర్తనలు)
*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*
******************************************************************************************

ప॥ ఎట్టు వలపించితివి యేమీ నెఱుగని నన్ను।పట్టరాదు ప్రాయమిది పైపై నున్నదిరా॥

చ॥ వినుకలి విరహమే వేడుక తోచెగాని।కనుగొంటే దమకము కడుబెట్టురా।
మనసున దలచుటే మంచిదయి వుండీగాని।తనువు గాగలించితే తతిగొనీ మఱపు॥

చ॥ తెమ్మలై తోంటికూటమి దిష్టమై వుండీగాని।కమ్మి మీదటి కోరిక గాసిబెట్టీరా।
చిమ్ముచు నీకెదురు చూచినదే యింపాయగాని।కమ్మర నంటితే గోరు కడువాడిరా॥

చ॥ మంచి దూతికలయెడ మాటలే చవాయగాని।కంచము పొత్తిచ్చితేనే కళదాకేరా।
అంచల శ్రీవేంకటేశ అలమేలు మంగనేను।యెంచి కూడితివి యిన్ని నియ్యకోలే యికను॥